# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

దిలావర్‌పూర్, నవంబర్ 4 : హ్యాట్రిక్ విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పట్టుదలతో పనిచేయాలని నిర్మల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సూచించారు. దిలావర్‌పూర్ మండలంలోని ఆయా గ్రామాల నాయకులు శనివారం మంత్రిని కలిశారు. అనంతరం గ్రామాల్లో పార్టీ పరిస్థితుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాల్వ ఆలయ చైర్మన్ మహేశ్, బీఆర్‌ఎస్ మండల నాయకులు కొడే నవీన్, సప్పుల రవి, రాథోడ్ అశోక్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



నిర్మల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

## బీఆర్‌ఎస్‌లో చేరిక..

కడెం, నవంబర్ 4 : కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మల స్వామితో పాటు, 100 మంది.., కన్నాపూర్ నాయకులు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ సమక్షంలో శనివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జడ్పీటీసీ పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, లింగాపూర్, కన్నాపూర్ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ కార్యాలయం ప్రారంభం..

కడెంలో పార్టీ కార్యాలయాన్ని భూక్యా జాన్సన్ నాయక్ ప్రారంభించారు. బీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మెలుగూరి రాజేశ్వర్ గౌడ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు రఫీక్ హైమద్, ఆత్మ కమిటీ చైర్మన్ కానూరి సతీశ్, వైస్ ఎంపీపీ కట్టా శ్యాంసుందర్, నాయకులు భుక్యా బాపురావ్, బోయిని మంగ, కాంపెల్లి రవి, కొండపురం లక్ష్మణ్, గౌసొద్దీన్, హసీబ్, ముబారక్, మహమూద్, కలీం, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి జాన్సన్‌నాయక్



పార్టీలో చేరుతున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్సుకోల సరస్వతి, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య, సీనియర్ నాయకుడు కొట్నాక రమేశ్‌కు గులాబీ కండువాలు కప్పుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి అల్లోల, ఆసిఫాబాద్ అభ్యర్థి కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు

# కాంగ్రెస్‌కు భారీ షాక్

- పార్టీకి గుడ్‌బై చెప్పిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్సుకోల సరస్వతి, సీనియర్ నాయకులు
- కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక
- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచ్చయ్య సైతం..
- కారెక్కేందుకు క్యూ కడుతున్న నేతలు

ఉట్నూర్/ఆసిఫాబాద్, నవంబర్ 4 : కాంగ్రెస్‌కు భారీ షాక్ తగిలింది. ఆసిఫాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆశించి నిరాశ ఎదుర్కొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్సుకోల సరస్వతి.., ఆదివాసులకు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రాధాన్యమివ్వకపోవడంతో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచ్చయ్య.., ఉట్నూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొట్నాక రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావ్, సీనియర్ నాయకులు మంగం విషంరావు, అర్క సీతారాం, అడ్వకేట్ పెందూర్ ప్రభాకర్ బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో పెందూర్ పుష్పారాణి, పలువురు చేరగా, తాజాగా వీరు శనివారం హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. గిరిజనుల చిరకాల స్వప్నం పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలుపుంచుకోవాలని సూచించారు. వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. ఆదివాసుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో జరగని అభివృద్ధి బీఆర్‌ఎస్ చేసి చూపించిందని, అందుకే బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు పేర్కొన్నారు. గిరిజన గ్రామాలకు తాగునీరు, బీటీ రోడ్లు వేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. మావనాటే మావరాజ్ కావాలని కోరే ఆదివాసులకు 500 జనాభా గల గ్రామాలను పంచాయతీలుగా మార్చి, స్థానిక యువతకు నాయకత్వం అందించారని, దండారీలకు రూ.10 వేలు, ఆదివాసీ దేవాలయాలకు నిధులు, కెస్లాపూర్‌కు నిధులు, కుమ్రం భీం జోడేఘాట్‌లో మ్యూజియం, గిరిజన గ్రామాలకు మంచినీరు, గిరిజనుల స్వప్నం పోడు పట్టాలు ఇవ్వడంతోపాటు, రైతు బంధు, రైతు బీమా అందించారని, గిరిజన రిజర్వేషన్ పెంచారని వెల్లడించారు. అలాగే జీవో నంబర్ 3 పునరుద్ధరించాలని, ఐటీడీఏ ఆధ్వర్యంలో డీఎస్సీ వేయాలని, ఉద్యోగాలు ఆదివాసీ యువతతో భర్తీ చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరినట్లు వారు తెలిపారు. అడకగకముందే ఎన్నో చేసిన సీఎం కేసీఆర్.. మరిన్ని చేసి, ఆదివాసుల అభ్యున్నతికి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, నాయకులు అబ్దుల్లా, ఆత్రం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### ఆకర్షితురాలినయ్యే పార్టీలో చేరిన..

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 4 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో తనను పార్టీలో చేరేలా చేసిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్సుకోల సరస్వతి అన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన అనంతరం, ఆమె మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టి, చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఇటీవల ప్రకటించిన మ్యానిఫెస్టోకు ఆకర్షితురాలినయ్యే పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మేజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో పల్లెలు

- గ్రామాల్లో ఇక్కట్లు తీర్చుతున్నం
- ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగు రామన్న



జైనథ్ : ఆదిలాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగు రామన్నకు స్వాగతం మారుగూడ గ్రామస్తులు

జైనథ్, నవంబర్ 4 : పల్లెలను ప్రగతి పథంలో నడిపిస్తున్నామని, గ్రామాల్లో ఇక్కట్లను తీర్చుతున్నామని ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జైనథ్ మండలం పార్డీ(కే), పార్డీ(బీ), మేడిగూడ(సీ), మేడిగూడ(ఆర్), జామిని, మారుగూడ గ్రామాల్లో శనివారం రోడ్ షో ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు వీర తిలకం దిద్ది ఆశీర్వదించారు. జోగు రామన్న మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ ఉచిత బీమా పథకం వర్తింపజేస్తామని తెలిపారు. గతంలో పాలించిన పాలకులు ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. తిరిగి ఎన్నికల్లో వచ్చి ఓట్లు అడగడం సిగ్గు చేటన్నారు. గిరిజన గ్రామాల్లో విద్య, వైద్య రంగాలను మెరుగుపర్చామన్నారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ, అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మేడిగూడలో మహిళలతో కలిపి కొలాటం ఆడారు.

### బీఆర్‌ఎస్‌లో చేరికలు...

మండలంలోని పార్డీ(కే) గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు ఉగ్గే విఠల్, బేల మండలానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహమ్మద్‌తోపాటు, దుబ్బగూడ మాజీ సర్పంచ్ నగేశ్ వారి అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్ చేరారు. వారికి ఎమ్మెల్యే జోగు రామన్న కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షులు రోకండ్ల రమేశ్, మండలాధ్యక్షుడు లింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్, ఐటీడీఏ డైరెక్టర్ దేవన్న, సర్పంచ్‌లు మోహన్, సంతోష్ రెడ్డి, ఎంపీటీసీలు భరత్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

### 200 మంది యువకుల చేరిక..

ఎదులాపురం, నవంబర్ 4 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గణేశ్ నాయకుడు ఆధ్వర్యంలో షాద్‌నగర్, బంగారిగూడ, రాంపూర్ గ్రామాల్లోని బీజేపీ కార్యకర్తలు 200 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి జోగు రామన్న గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం, మంత్రి కేటీఆర్ ప్రత్యేక కృషితో జిల్లా కేంద్రంలో ఐటీ టవర్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఇందులో సుమారు 200 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. రూ.40కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఐటీ టవర్‌లో యేటా 500 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. రైల్వే ఓవర్ బిడ్జి నిర్మాణ పనులు సైతం ప్రారంభమయ్యాయన్నారు. ఇక్కడి బీజేపే నాయకులు తనపై అసత్య ప్రచారలు, ఆరోపణలు చేస్తున్నారన్నారు. సీబీసీఐడీ, సీబీఐ, ఇతర దర్యాప్తు సంస్థల ద్వారా దాడులు చేసుకోవచ్చని వారికి ఎమ్మెల్యే సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పట్టణ అధ్యక్షప్రధాన కార్యదర్శులు అలాల్ అజయ్, అష్రఫ్, వార్డు కౌన్సిలర్లు ప్రకాశ్, అవుల వెంకన్న, బీఆర్‌ఎస్ నాయకులు రాంకుమార్, ఫిరోజ్, మోసిన్, సద్దాం, ఉదయ్, బుట్టి శివకుమార్, సాయికుమార్, నాయకులు ఉన్నారు.



కౌఠ (బీ)లో కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్న బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్

# ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్
- కౌఠ (బీ), కుచ్లాపూర్, ధన్నూర్ (బీ) గ్రామాల్లో ప్రచారం

బోథ్, నవంబర్ 4 : 'బోథ్ నియోజకవర్గ బీఆ ర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను. ఒక్కసారి ఆదరించండి.. మరింత అభివృద్ధి చేసి చూపిస్తా..' అంటూ అనిల్ జాదవ్ ప్రజలను కోరారు. మండలంలోని కౌఠ (బీ), కుచ్లాపూర్, ధన్నూర్ (బీ) గ్రామాల్లో శనివారం స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఆయనకు డప్పు చప్పుళ్ల నడుమ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు పట్టారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కండ్ల ముందే కనిస్తున్నాయన్నారు. గతంలో పాలించిన పార్టీల పనితీరు, కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ సర్కారు తీరును గమనించాలని సూచించారు. మరోసారి అధికారంలోకి వస్తే రైతు బంధు, పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పెంపు, గృహలక్ష్మి, ఇంటింటా బీమా, సన్నబియ్యం తదితర పథకాలతో పాటు పాత పథకాలన్నింటినీ కొనసాగిస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పక్క మండలానికి చెందిన తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి, సొసైటీ చైర్మన్ కే ప్రశాంత్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.